# మాబడి

పిల్లల పత్రిక


SCHOOL MAGAZINE

MONTHLY

## DECEMBER'19




courtesy by https://swikblog.com













జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం -ప్రచురణలు

# ప్రముఖుల సందేశం



"అందరికీ హృదయ పూర్వక నమస్కారాలు. నేను మా వూరి బడికి SMC చైర్మన్ గా ఎన్నుకోబడ్డాను. మావూరి బడి నుండి ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో 'మాబడి' ONLINE మాసపత్రికను విడుదల చేస్తున్నందుకు నాకు ఏంతో గర్వంగా వుంది. విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మాకు ఇది ఏంతో గర్వకారణం."

- **శ్రీ D సులోచన, SMC చైర్మన్, ZPHS రాజేశ్వరపురం .**



"ఒక మామూలు గ్రామంలో విద్యార్థులందరికీ పనికి వచ్చే విధంగా ఒక మ్యాగజైన్ ని తీసుకొని రావటం ఎంతో హర్షనీయ విషయం. అందులో పేద విద్యార్థులకు పనికి వచ్చే విధంగా తేట తెలుగు భాషలో మాబడి పత్రికను ముద్రించుట ఇందుకు కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు ముఖ్యంగా సంపాదకుడిగా వ్యవహరిస్తున్న నా మిత్రుడు ఆదిత్య కుమార్ ని అభినందించక తప్పదు.

పిల్లలకు ఆసక్తి కలిగించే అనేకమైన అంశాలు వింతలు విశేషాలు ఈ పత్రికలో పొందుపరచబడ్డాయి అంతేకాక వారిలో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా చిత్రలేఖనాన్ని, కథలు రాయటం, కవితలు రాయటం కూడా ప్రోత్సహించడం ఆనందంగా ఉంది.

స్ఫూర్తిని కలిగించే వ్యక్తుల జీవితాల గురించి తెలపటానికి కూడా పేజీ కేటాయించడం ఖచ్చితంగా విద్యార్థులలో స్ఫూర్తి కలిగిస్తుంది. వారు చైతన్యవంతులైన పౌరులుగా మారటానికి ప్రోత్సహిస్తుంది.

**ఈ స్ఫూర్తితో నేను కమిషనర్ గా ఉన్న రామగుండం నగరంలో కూడా ఇటువంటి పత్రికను ప్రచురించాలని ఉంది."**

- **శ్రీ B.శ్రీనివాస్, కమిషనర్,రామగుండం.**

# మాబడి

పిల్లల పత్రిక

SCHOOL MAGAZINE

సంపుటి:1 మాసపత్రిక సంచిక: 5

పేజీలు : 30

వెల : ఉచితం


## సంపాదకులు



**ఆకు(ఆదిత్య కుమార్), స్కూల్ అసిస్టెంట్**

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా

## *గౌరవ సంపాదకులు*





***సి.హెచ్.లత, ప్రధానోపాధ్యాయురాలు,***

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా

***వి.వేణుగోపాల్ రాజు, స్కూల్ అసిస్టెంట్***

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా

*Best compliments from*

***సర్పంచ్.శ్రీ.దండా పుల్లయ్య గారు మరియు SMC వైస్ చైర్మన్ D.ఉపేందర్ గారు***

***జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం - ప్రచురణలు***

# లోపలి పేజీల్లో

## ఈ నెలలో.......

- ✓ మా బడి గురించి...
- ✓ వింత ప్రపంచం
- ✓ నేనెవరో తెలుసా!
- ✓ మీకు తెలుసా?
- ✓ నింపండి-గెలవండి
- ✓ నేను గీసిన బొమ్మ
- ✓ हिंदी चुटकुले
- ✓ ఈ నెలలో మా బడిలో.....
- ✓ ఎవరు కనుగొన్నారో తెలుసా!
- ✓ నేను చేసిన ప్రయోగం
- ✓ సులభంగా గణితం నేర్చుకుందాం
- ✓ అద్భుత యంత్రం
- ✓ బొమ్మలు వేయడం ఎలా?
- ✓ గణిత శాస్త్రవేత్తలు – సేవలు
- ✓ తెలుసుకుందామా!
- ✓ స్పెషల్ స్టోరీ
- ✓ ఈ నెలలో పుట్టిన నేను పెద్దయ్యాక..
- ✓ ఇంగ్లీషు లో మాట్లాడదాం రండి.
- ✓ కవితలు రాద్దాం రండి
- ✓ పదాలు పలుకుదాం ఇలా...
- ✓ కథ చెప్తుతా .. ఊ కొడతావా...
- ✓ మెదడుకు మేత
- ✓ స్టూడెంట్ కార్నర్

చూశారా ఫ్రెండ్స్, ఎన్ని ఉన్నాయో కదా! ఇవన్నీ మీరందరూ తప్పక చదవండి. చదువుతారు కదూ!

ఇది మీ పత్రిక. మీ కోసమే రాయబడుతున్న పత్రిక.

నెల నెలా పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తారని ఆశిస్తూ....

ఇక చదవండి.....

# సంపాదకీయం

## హాయ్ ఫ్రెండ్స్!

బాగున్నారా! నవంబర్ నెలలో మనందరం మీకు ఏంతో ఇష్టమైన బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాం. అలాగే నవంబర్ 26న 70వ రాజ్యాంగ దినోత్సవాన్ని దేశమంతటా నిర్వహించుకున్నాం. ఈ సందర్భంగా మనందరం ప్రతిజ్ఞ చేసాం. సుదీర్ఘ కాలం పరాయి పాలనలో వున్న మన దేశం ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చింది. ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం వుంటుంది. ఈ రాజ్యాంగం అనేది ప్రజలకూ, ప్రభుత్వానికి ఒక కరదీపిక లాంటిది. మన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న ఆమోదించడం జరిగింది. జనవరి 26, 1950 నుండి అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీ నవంబర్ 26న ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని మనందరం దేసవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. తద్వారా మనం మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి గురించి ఎన్నో విషయాలను తెలుసుకోగలుగుతున్నాం. అలాగే ఈ పత్రిక నుండి  కూడా కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటారు. అందుకే ఈ చిన్ని పుస్తకాన్ని మీరు తప్పక చదవాలి.

ప్రతీనెలా ఉండేవే కదా ఇంకా కొత్తవి ఏముంటాయి అనుకుంటున్నారా!  చదివితేనే కదా మీకు తెలిసేది. మనం ప్రపంచ జ్ఞానాన్ని కొంతైనా తెలుసుకోవడానికి ప్రయత్నం చేద్దాం. ఇందులో భాగంగా నేను మా బడి పిల్లల్ని ఈ పత్రికలో భాగస్వాములను చేసాను. మీరూ భాగస్వాములు కావచ్చు. అందుకే అందరూ తప్పక చదవండి. నచ్చిన వాటి గురించి, నచ్చని వాటి గురించి అందరితో చర్చించండి. అలా చేయడం వలన మీకు ఏంతో మంది ఫ్రెండ్స్ అవుతారు.

ఇకపోతే ఈ నెలలో అనగా డిసెంబర్ 10న  ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. హక్కును సృష్టించిందీ మనమే! కాలరాసేదీ మనమే!మనిషిగా పుట్టినందుకు మనిషికి కొన్ని హక్కులున్నాయి. ఈ హక్కులను కూడా సృష్టించింది మనమే....ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు కాలరాసేదీ మనమే! ఆలోచించండి.


ప్రపంచ దేశాల్లోని ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నినాదంతో  స్వేచ్ఛగా బతకాలనే ఉద్దేశంతో మానవ హక్కుల దినోత్సావాన్ని నిర్వహించుకుంటున్నాం.

**రామగుండం కమీషనర్ శ్రీ. బి.శ్రీనివాస్ గారి స్పందను చూస్తే, ఈ పత్రికకు ఎంత ఆదరణ లభించిందో మీకు అర్థం అవుతుంది.  ప్రతి నెలా మీ కోసం ఒక పేజీని కేటాయించాను . మీరు రచనలతో సిద్ధంగా వుండండి. ఈ పత్రికను చదివిన చాలామంది "ఇందులో కేవలం మీ బడిలోని వారి రచనలు మాత్రమే ఉంటున్నాయి కదా, మాకూ అవకాశం ఇస్తే బావుంటుంది" అని అభిప్రాయం వెలిబుచ్చారు. తప్పక వారి కోరిక మేరకు జనవరి నుండి ఒక్కొక్క నెల ఒక జిల్లా నుండి మేధావులు, విద్యార్థులు పంపిన వాటిని ప్రచురించడం జరుగుతుంది . ఇది మీ పత్రిక. మీకోసమే రాయబడుతున్న పత్రిక.**

ఈ పుస్తకాన్ని మీ ముందుకు తీసుకు రావడంలో సహాయ పడిన శ్రేయోభిలాషులకు, రచయితలకు జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

మీకు ఎంతో కొంత ఉపయోగపడుతుందనే నమ్మకంతో..........

**మీ**



ఆకు

# మా బడి గురించి . . . . . . . . . .





స్నేహితులందరికీ నమస్కారములు,

మాబడి నుండి నవంబర్ నెలలో విడుదలైన 'మాబడి' మ్యాగజైన్ కి మీనుండి వచ్చిన స్పందన మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ప్రతిఒక్కరూ మాసపత్రికను పిల్లలకు అందించడానికి చేసిన ప్రయత్నాలు మాకు మంచి ప్రోత్సాహాన్ని ఇచ్చాయి. వారందరికీ ధన్యవాదములు. ప్రతినెలా మా బాధ్యత పెరుగుతుందని చెప్పడానికి గర్వంగా వుంది. అందుకు మీతోపాటు మా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మా స్టాఫ్ కి నా ధన్యవాదములు. రెండు రాష్ట్రాల నుండి ఎంతో మంది ఫోన్ల ద్వారా, మెసేజ్ ల ద్వారా వారి వారి స్పందనలు తెలుపుతున్నారు. వారందరికీ మా స్టాఫ్ మరియు పిల్లల తరఫున కృతజ్ఞతలు. అలాగే జనవరి నెలనుండి రెండు రాష్ట్రాలలోని వివిధ జిల్లాల ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను భాగస్వాములను చేయబోతున్నాం. మీ అమూల్యమైన సలహాలు సూచనల కోసం ఎదురుచూస్తున్నాం. మీ అభిరుచులకు అనుగుణంగా మా పత్రికను తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాను.

ఇక పోతే మా బడి గురించి...

మాది ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. మా బడిలో ప్రతి నెలా రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తుంటాము.

మా బడిలో 6 నుండి 10 తరగతుల వరకు తెలుగు మీడియం మరియు 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం వున్నాయి. ప్రతి సంవత్సరం 10వ తరగతి లో 95% పైగా ఉత్తీర్ణత సాధిస్తున్నాం.

పుస్తక పఠనం వలన పిల్లలలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ సంచికను ప్రారంభించాము. మీ అందరి ఆశీస్సులతో ఈ మాస పత్రికను ఇంకా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నాను.

మీ స్పందన కోసం ఎదురుచూస్తూ........ మీ **లత**

# వింత ప్రపంచం



**సేకరణ:**
తరణి, 7వ తరగతి,
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.ఖమ్మం జిల్లా.

## ఆహా ఇవి ఎంత వింతో!......

**ఈ సువిశాల ప్రపంచంలో ఎన్నో వింతలూ విశేషాలూ మనం చూస్తూనే వుంటాం. కానీ కొన్ని వింతలు మనకు ఆశ్చర్యానికి గురి చేస్తాయి. అటువంటివే ఈ నెల కొన్ని ...మీ కోసం**



**కోకో డి మెర్ పామ్ (లోడోయిసియా మాల్దీవికా):** దీనిని డబుల్ కొబ్బరి అని కూడా పిలుస్తారు. ఇవి హిందూ మహాసముద్రంలోని సీషెల్స్ దీవులలో పెరుగుతాయి.దీని పండు బరువు 42 కేజీల వరకు వుంటుంది. కేవలం గింజ బరువే దాదాపు 17 కేజీలు వుంటుంది. ప్రపంచం లోనే పెద్ద గింజలు అని చెప్పవచ్చు.



పిల్లి కు ఇంత ప్రత్యేకత ఏంటి అనుకుంటున్నారా! ఐతే మీరు పొరబడ్డట్టే. దీని పేరు స్టబ్స్. ఇది అలాస్కా లోని టాల్కిట్నా అనే పట్టణానికి ఏప్రిల్ 12,1997 నుండి జూలై 21,2017 వరకు మేయర్ గా పనిచేసింది. అంటే అది చనిపోయే వరకు అన్నమాట. ఒకసారి ఆగష్టు 31, 2013న వీధుల్లో తిరుగుతున్నపుడు దీనిపై వీధి కుక్క దాడి చేసింది. స్థానిక పశువైద్యుని వద్ద చికిత్స తర్వాత సెప్టెంబర్ 9, 2013న ఇంటికి తిరిగి వచ్చింది. ఎంత గొప్పో కదా! 20 సంవత్సరాల 3 నెలల వయసులో ఇది మరణించింది.







ప్రక్కన వున్నదేంటో తెలుసా? ఉమ్మి వేసే జంతువు. అవును మీరు చదివింది నిజమే. దక్షిణ అమెరికాలో నివసించే "లామా" అనే పెంపుడు ఒంటె. అధిక బరువు వేసినపుడు అది కదలడానికి నిరాకరిస్తుంది. నేల మీద పడుకుంటుంది. భారం తగ్గించేంత వరకు తన యజమానిపై ఉమ్మి వేస్తుంది. తన్నుతుంది. ఇవి సాధారణంగా ఉమ్మి వేయవు. వాటికి ఎవరైనా కష్టాన్ని కల్గించినపుడు మాత్రమే ఇవి ఉమ్మి వేస్తాయి.

# నేనెవరో తెలుసా!



ఆకు(ఆదిత్య కుమార్), SA
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.

**డియర్ ఫ్రెండ్స్!**
**ఈ శీర్షికలో ప్రతి నెల ఒక మూలకం తన గురించిన ఆసక్తి కర విషయాలను మనతో పంచుకుంటుంది. వాటిలో కొన్ని మనకు తెలిసినవి ఉండవచ్చేమో! కానీ తెలియనివి ఇంకొన్ని ఉండవచ్చుగా! చదివితేనే కదా తెలిసేది. కాబట్టి మీరు చదివి మీ అభిప్రాయాలు చెప్పండి.**

హలో ఫ్రెండ్స్! నేను మీకు ఉపయోగపడే నెంబర్ 5 మూలకాన్ని. అదేనండీ! బోరాన్ ని. నా పరమాణు సంఖ్య 5. నవీన ఆవర్తన పట్టికలో 13వ గ్రూపు మరియు రెండవ పీరియడ్ కు చెందిన P బ్లాక్ మూలకాన్ని. నా సంకేతము 'B'. నేను పూర్తిగా కాస్మిక్ కిరణాల చేతనే ఉత్పత్తి అవుతాను. నేను సౌర వ్యవస్థలోనూ, భూపటలం పైన చాలా తక్కువగా లభిస్తాను.

నా యొక్క ముఖ్యమైన ఖనిజాలు

కోలమనైట్ ($Ca_2B_6O_{11}\cdot 5H_2O$)



యులెక్సైట్ ($NaCaB_5O_6(OH)_6\cdot 5H_2O$)




టిన్కల్ లేదా బొరాక్స్ ($Na_2B_4O_7.\ 10H_2O$)



కెర్నైట్($B_4O_6(OH)_2$)



నేను అర్జెంటీనా, చిలీ, రష్యా, చైనా మరియు పెరూలలో ఉన్నాయి. నేను నలుపు రంగు లో వుంటాను. నేను చాలా ధృడంగా ఉండే లోహాన్ని. వజ్రం తర్వాత నాయొక్క సమ్మేళనం బోరాన్ నైట్రైడ్ (BN) రెండవ అత్యంత గట్టి పదార్థం.




నన్ను మొదటగా కనుగొన్నది ఫ్రెంచ్ దేశస్తులైన **జోసెఫ్ లూయిస్ గెలూసాక్** మరియు **లూయిస్ జక్వియస్ తెనార్డ్** లు.





మొదట వేరు చేయగలిగింది సర్ హంఫ్రీ డేవీ




అన్నట్టూ మరచిపోయాను. మీ శరీర భాగాలను ఎక్స్ రే, స్కానింగ్ ల ద్వారా ఎలా చూస్తారో,మమ్మల్ని వర్ణపటాల ద్వారా అలా చూస్తారు. నా ఫోటోలను చూడండి.



**బోరాన్ వర్ణపటరేఖలు**




**ఎలక్ట్రాన్ షెల్**




**స్ఫటిక నిర్మాణం**


## ఆవర్తన పట్టికలో నా స్థానం:

| Perioda \ Skupina | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 H | | | | | | | | | | | | | | | | | 2 He |
| 2 | 3 Li | 4 Be | | | | | | | | | | | 5 B | 6 C | 7 N | 8 O | 9 F | 10 Ne |
| 3 | 11 Na | 12 Mg | | | | | | | | | | | 13 Al | 14 Si | 15 P | 16 S | 17 Cl | 18 Ar |
| 4 | 19 K | 20 Ca | 21 Sc | 22 Ti | 23 V | 24 Cr | 25 Mn | 26 Fe | 27 Co | 28 Ni | 29 Cu | 30 Zn | 31 Ga | 32 Ge | 33 As | 34 Se | 35 Br | 36 Kr |
| 5 | 37 Rb | 38 Sr | 39 Y | 40 Zr | 41 Nb | 42 Mo | 43 Tc | 44 Ru | 45 Rh | 46 Pd | 47 Ag | 48 Cd | 49 In | 50 Sn | 51 Sb | 52 Te | 53 I | 54 Xe |
| 6 | 55 Cs | 56 Ba | | 72 Hf | 73 Ta | 74 W | 75 Re | 76 Os | 77 Ir | 78 Pt | 79 Au | 80 Hg | 81 Tl | 82 Pb | 83 Bi | 84 Po | 85 At | 86 Rn |
| 7 | 87 Fr | 88 Ra | | 104 Rf | 105 Db | 106 Sg | 107 Bh | 108 Hs | 109 Mt | 110 Ds | 111 Rg | 112 Cn | 113 Uut | 114 Fl | 115 Uup | 116 Lv | 117 Uus | 118 Uuo |

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Lantanidi | 57 La | 58 Ce | 59 Pr | 60 Nd | 61 Pm | 62 Sm | 63 Eu | 64 Gd | 65 Tb | 66 Dy | 67 Ho | 68 Er | 69 Tm | 70 Yb | 71 Lu |
| Aktinidi | 89 Ac | 90 Th | 91 Pa | 92 U | 93 Np | 94 Pu | 95 Am | 96 Cm | 97 Bk | 98 Cf | 99 Es | 100 Fm | 101 Md | 102 No | 103 Lr |

## మీ నిత్య జీవితంలో నేను:

**నన్ను నిత్య జీవితంలో ఎక్కడెక్కడ ఎలా వాడతారో చూడండి.**




- మొక్క జీవన ప్రక్రియలో ప్రముఖ పాత్ర పోషిస్తాను. ఆకుల్లో తయారయ్యే ఆహారం మొక్కలోని అన్ని భాగాలకు చేరవేయడంలో మరియు మొక్క నీటి అవసరాల మీద ప్రభావం చూపిస్తాను. మొక్కలో కాల్షియం మరియు పొటాష్ల నిష్పత్తిని క్రమబద్ధీకరిస్తాను.

**మొక్కలలో నా లోపం వలన కలిగే లక్షణాలు** : కొత్తగా వచ్చే లేత ఆకులు మొదటి భాగంలో ఆకుపచ్చ రంగు కోల్పోవడం, మెలికలు తిరగడం, వంకరలు తిరిగి ఆకులు మారిపోవడం, ఆకులు మందంగా తయారవ్వడం జరుగుతుంది.

వేరుశనగలో తక్కువ ఊడలు దిగడం, కాయలు డొల్లగా తయారయి పప్పు నల్లగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. నా లోపం వలన గింజలు సరిగ్గా ఏర్పడక పంట దిగుబడి తగ్గిపోతుంది.




- నన్ను క్రిందున్న వ్యాధుల చికిత్సకు, నియంత్రణకు, నివారణ & మెరుగుదల కొరకు ఉపయోగిస్తారు

| | |
|---|---|
| ఆస్టియో ఆర్థరైటిస్ | ఎముకలు బలంగా తయారవడానికి |
| టెస్టోస్టెరాన్ స్థాయి పెంచడానికి | ఈస్ట్ ఇన్ఫెక్షన్లు |

- నేను కార్బన్ తో కలిసి బోరాన్ కార్బైడ్ ($B_4C$) అనే గట్టి పదార్థంగా ఏర్పడతాను. దీనితో తాళాలు తయారు చేస్తారు.

- వాహనాల బ్రేక్ లైనింగ్ లలో



క్షిపణి నిరోధకవాహనాల లోహపుపూతకు



- నా ఖనిజం బోరాక్సును మరియు అమ్మోనియం క్లోరైడ్ మిశ్రమాన్ని ఇనుము మరియు ఉక్కు లోహాలను వెల్డింగు చేసేటపుడు పూరకంగా ఉపయోగిస్తారు.ఈ మిశ్రమం ఐరన్ ఆక్సైడ్ ద్రవీభవన ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. బంగారు వెండి ఆభరణాలను అతుకుటకు బోరాక్సును నీటితో కలిపి ఉపయోగిస్తారు. అలాగే తరచుగా **ఫోర్జ్ వెల్డింగు** చెయ్యుటకు బోరాక్సును వాడెదరు.



- దీపావళి టపాసులలో గ్రీన్ కలర్ రావడానికి






ముఖ్యంగా నా యొక్క సిలికేట్ (బోరో సిలికేట్) ని గాజు పాత్రల తయారీకి వాడతారు.



**ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా అనేక పారిశ్రామిక వినియోగాలున్నాయి.** మీ **బోరాన్**

## అక్షరాలతో బొమ్మలు గీద్దాం...

**ఈ శీర్షికలో ఆంగ్ల అక్షరాలతో బొమ్మలను ఎలా గీయవచ్చో నేర్చుకుందాం. రెండు రాష్ట్రాలలోని విద్యార్థులెవరైనా పంపవచ్చు. బావుంటే ప్రచురిస్తాం. త్వరగా పంపండి. ఈరోజు "C" తో బొమ్మ ఎలా గీయ వచ్చో చూద్దాం....**









# నింపండి –గెలవండి 4

ఈ శీర్షిక కేవలం రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే. 6 నుండి 10 వ తరగతి చదివే వారు మాత్రమే అర్హులు. మీరు చేయవలసిందల్లా క్రింది పజిల్ ను మీ స్వదస్తూరితో నింపి, మీ పేరు, తరగతి, స్కూల్ పేరు, ఊరు రాసి మీ పాఠశాల ఉపాధ్యాయుని ద్వారా మాకు ప్రతినెలా 27 వ తేదీ వరకు అందేలా పంపాలి. సరైన జవాబు రాసిన వారికి 100 రూపాయల బహుమతి ఇవ్వబడును. ఒక్కరి కంటే ఎక్కువ మంది సరైన జవాబు రాస్తే లాటరీ ద్వారా విజేతను ఎంపిక చేస్తాం. మరెందుకు ఆలస్యం.. పుస్తకం, పెన్ను తీసుకొని నింపండి…గెలవండి….

## నింపండి గెలవండి



మాణిక్య రావు

**బహుమతి**

**100 రూపాయలు**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ■ | ■ | 3 | | | 4 | | ■ |
| | ■ | ■ | | ■ | 5 | | ■ | ■ | | ■ | 6 |
| | ■ | 7 | ■ | 8 | ■ | ■ | 9 | | ■ | ■ | |
| 10 | | | ■ | | ■ | 11 | ■ | ■ | 12 | | |
| ■ | ■ | ■ | ■ | ■ | 13 | | | ■ | | ■ | ■ |
| 14 | | 15 | ■ | 16 | ■ | | ■ | ■ | 17 | 18 | |
| ■ | ■ | | ■ | 19 | 20 | ■ | 21 | | ■ | | ■ |
| 22 | | | ■ | ■ | | ■ | | ■ | 23 | | |
| | ■ | ■ | ■ | 24 | | | | ■ | ■ | | ■ |
| 25 | | 26 | | ■ | | ■ | ■ | 27 | ■ | | ■ |
| ■ | ■ | | ■ | 28 | | ■ | 29 | ■ | 30 | ■ | 31 |
| 32 | | | ■ | | ■ | 33 | | | | | |

### నిలువు:

1. 'సర్వోత్తముడు 'ఏ సంధి? (4) 2. కలపను కోయడానికి ఉపయోగించేది(2)
3. జీవులలో ఆహారం జీర్ణం కాగా మిగిలిపోయే విసర్జక పదార్థము (2)
4. శరీరం .( 2)
6. 'కొడుకు' ఆంగ్లంలో (3) 7. మత్స్యం (2)
8. 'अहिंसा ' का विलोम शब्द (2)
11. 'अच्छा' का विलोम शब्द (3) 12. Past form of 'do' (3)
15. "బెంగాల్ పులి" మన జాతీయ ………. (3)
16. అమృతం (2) 18. opposite of "outer" (5)
20. చీల్చడానికి పనికి వచ్చే దంతాలు.(5)
21. శునకాలు (3) 22. సంతోషమే సగం ……….(3)
26. "Proof" తెలుగులో (3)
28. 'దేవత' పర్యాయపదం (2) 29. వర్షం (2)
30. మన దేశం లో ప్రధాన పంట మరియు దక్షిణ భారతీయుల ముఖ్య ఆహారం(2) 31. "Angle" తెలుగులో (2)

### అడ్డం

1. "ఒక సంఖ్యను మరో సంఖ్య చే హెచ్చవేయడం " (4)
3. భోపాల్ రాజధాని గా గల రాష్ట్రం (5)
5. "నీరు" పర్యాయపదం (2)
9. వస్తువు యొక్క స్థాన భ్రంశము లో మార్పు రేటు (2) 10. సముద్రం కుడి నుండి ఎడమకు (3) 12. 'గుహ' ఆంగ్లంలో (3) 13. "కోతి" హిందీ లో (3) 14. మూడు భుజాలు గల సంవృత పటం (3) 19. వెల (2) 17. 'మంచుటు' ఆంగ్లంలో (3) 21. 'బియాస్ 'నది ప్రక్కన గల లోయ (2) 22. వస్తువు పై గల గురుత్వాకర్షణ బలము(3) 23. "మొదటి సహజ సంఖ్య" ఆంగ్లంలో (3) 24. "వనిత" బహువచనం (4). 25. ముందు + కురులు = (4)
27. "सफलता" में प्रत्यय (1) 28. "Thousands" తెలుగు లో (2) 32. "ఆర్గాన్" ఒక జడ ……….(3) 33. $\pi r^2 h$ సూత్రాన్ని ఉపయోగించి స్థూపం యొక్క …………. ను కనుగొంటాము.



**మంచి కోసం చేసే పోరాటంలో**

**ఓడిపోయినా అది గెలుపే అవుతుంది.**






# నేను గీసిన బొమ్మ



ఈ శీర్షిక కేవలం మా పాఠశాల విద్యార్థులకు మాత్రమే. మా పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్నవారు వారి మనసుకు నచ్చిన బొమ్మను వేసి, రంగులు దిద్ది వారి తరగతి ఉపాధ్యాయుని ద్వారా పంపితే, బాగున్నవి ప్రచురించడం జరుగుతుంది. బాగా వేసిన వారికి బహుమతులు కూడా అందజేయడం జరుగుతుంది.













**పజిల్ – 3 కి సరియైన జవాబులు వ్రాసి బహుమతి పొందిన K.సింధు X, సోమన్ గుర్తి HM శ్రీ అజయ్ సింగ్ గారి ద్వారా బహుమతిని అందుకుంటున్న దృశ్యం...**

**మీరు కూడా ఇలాగే భాగస్వాములు కండి మరి...**





**టి.దుర్గాదేవి,PET**

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం



# ఈ నెలలో మా బడిలో .........

**ఈ శీర్షికలో ఈ నెలలో మా బడిలో జరిగిన వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుంది. ఇవి ఇతరులకు ప్రేరణనిస్తాయని మా ఉద్దేశ్యం. అలాగే మా పిల్లల్లో కూడా అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలనే ఆసక్తిని పెంచవచ్చని మా అభిప్రాయం**



నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నాం. ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందించడం జరిగింది.




నవంబర్ 19న "World Toilet Day" సందర్భంగా ప్రజలలో అవగాహన కల్పించడం కోసం సర్పంచ్ దండా పుల్లయ్య గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



పాఠశాల స్థాయి "చెకుముకి" పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో బాలరాజ X, సుజిత X, కావ్య X లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొంది, మండల స్థాయి పోటీలో పాల్గొని అక్కడ కూడా ప్రథమంగ నిలిచారు.





నవంబర్ 28 న మా బడిలో "స్వయం పాలన దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించుకున్నాం. ఇందులో ప్రధానోపాధ్యాయురాలిగా జీవిత X వ్యవహరించింది. పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఎంతో చక్కగా వారికి కేటాయించిన సబ్జెక్టులను బోధించారు. అటెండర్ గా వ్యవహరించిన చిరంజీవి VIII యొక్క పనితీరు అందర్నీ ఆకట్టుకుంది.



నవంబర్ 30 న బడిలో జరిగిన SMC ఎన్నికల్లో D.సులోచన చైర్మన్ గా, D.ఉపేందర్ వైస్ చైర్మన్ గా, I.ఉష, G.వెంకన్న, R.అలివేలు, N.వీరబాబు, T.ఉపేంద్ర, B.వెంకటరమణ, V.వసంత సభ్యులుగా ఎన్నికైనారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లత గారు అభినందించి, పాఠశాల ప్రగతికి కృషి చేయాలని కోరారు.

# ఎవరు కనుగొన్నారో తెలుసా?




ఇందు, 10వ తరగతి,
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.ఖమ్మం

# పిన్నీసు పుట్టిందిలా......




హాయ్ ఫ్రెండ్స్,



నన్ను గుర్తుపట్టారా! మీకు ఎప్పుడెప్పుడు ఎలా ఉపయోగపడతానో గుర్తొచ్చిందా! మీకు సహాయం చేసిన వారిని మీరు మరిచిపోలేరని తెలుసులే. విడిపోయిన వాటిని కలపడమే నా పని. వారి మధ్య విడదీయరాని బంధాన్ని ఏర్పరుస్తాను. ఐకమత్యమే మహా బలం అన్నారు కదా! పెద్దలు. పెద్దల మాటను మనం గౌరవించాలి కదా... చిన్నదాన్నైనా నా జీవితం ఎప్పుడూ ఇతరులకు సహాయం చేయచేయడం కోసమే....


ఇతరులకు సహాయం చేయడం లోనే వుంటుంది మజా! సరే ఇంతకీ నేనెవరినో గుర్తొచ్చిందా... అదేనండీ.. మీ పిన్నీసును....

**ఇంతకీ నన్ను ఎవరు కనుగొన్నారో తెలుసా!**





నా పుట్టుక క్రీ. పూ. 14 వ శతాబ్ధానికి చెందిన మైసేనియన్ గ్రీకు నాగరికతలో జరిగింది. మమ్మల్ని గ్రీకులు ఫిబులే (ఏక వచనం ఫిబుల) అని పిలిచేవారు. క్రీ. పూ. 13, 14 శతాబ్ధాలకు చెందిన మేము దాదాపు ప్రస్తుతమున్న వాటి లాగే వున్నాం.. బ్లింకెన్ బర్గ్ యొక్క Fibules grecques et orientales అనే 1926 పుస్తకములో మా పుట్టుక గురించి వివరంగా వ్రాయబడింది.

నన్ను మొదటగా అమెరికా మెకానిక్ ఐన **వాల్టర్ హంట్** ప్రస్తుతం మీరు వాడుతున్న రకాన్ని పోలి వుండే దాన్ని కనుగొన్నాడు. పక్క పటంలో చూడండి. అతను దీనిని విచిత్ర పరిస్థితులలో కనుగొనాల్సి వచ్చింది. తన స్నేహితుని బాకీ వున్న 15 డాలర్లను తిరిగి చెల్లించడం కోసం చేసే ప్రయత్నాలలో భాగంగా నన్ను కనుగొన్నాడు.


వాల్టర్ హంట్

ఇందుకు గాను అమెరికన్ ప్రభుత్వం ఈయనకు ఏప్రిల్ 10, 1849 న యు.ఎస్. పేటెంట్ # 6,281 జారీ చేసిన తరువాత హంట్ పేటెంట్‌ను W.R. గ్రేస్ అండ్ కంపెనీకి $ 400 కు విక్రయించాడు. ఆ డబ్బును ఉపయోగించి, హంట్ తన స్నేహితుడికి ఇవ్వాల్సిన $ 15 చెల్లించి, మిగిలిన $ 385 ను తనకోసం ఉంచాడు. హంట్ గ్రహించడంలో విఫలమైన విషయం ఏమిటంటే, తరువాతి సంవత్సరాల్లో, W.R. గ్రేస్ అండ్ కంపెనీ అతని ఆవిష్కరణ నుండి మిలియన్ డాలర్ల లాభాలను ఆర్జించింది. అందుకే దేనికైనా తెలివి వుండాలి అంటారు.


పంక్ సంస్కృతి

డిక్ హిబ్‌డిజ్ ప్రకారం 1970 దశకము మధ్యలో బ్రిటన్‌లో పంక్ సంస్కృతిలో యుద్ధానంతర శ్రామికవర్గ యువత యొక్క వేషములో కరుకుదనాన్ని సూచించటానికోసం నన్ను విరివిగా ఉపయోగించారు.


వెండితో చేసినవి

అంతే కాదు నన్ను రకరకాలుగా ఉపయోగిస్తున్నారు. అందుకు కారణం నాకు ఒక చివర రెండింటిని బంధించే విధంగా తొడుగు ఉండటమే. నన్ను రకరకాల పదార్థాలతో తయారుచేస్తున్నారు.

2016 లో యునైటెడ్ కింగ్‌డమ్‌లో బ్రెక్సిట్ ప్రజాభిప్రాయ సేకరణ తరువాత జాత్యహంకార బాధితులకు సంఘీభావానికి చిహ్నంగా దుస్తులపై నన్ను ధరించేవారు.



నాకు కొన్ని సంస్కృతులు, సాంప్రదాయాలలో ఎంతో విలువ వుంది. భారత దేశంలో ఈ సంస్కృతి తరతరాలుగా వస్తూవుంది.

ఉక్రైనియన్ల నమ్మకం ప్రకారం దుష్టశక్తులను నివారించడానికి ఒక మార్గంగా నన్ను వారి పిల్లల దుస్తులపై నన్ను ఉపయోగిస్తారు.

కొన్ని దేశాలలో నన్ను భద్రతకు చిహ్నంగా చూస్తారు.

మీరు కూడా ఎన్నో విధాలుగా వాడుతుంటారు. ఒక్కొక్కప్పుడు నేను లేక పోతే మీరు పడే బాధ ఏమిటో ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. అందుకే చిన్న దానికైనా ఎంతో విలువ ఉంటుందని గ్రహించండి....

నాలో రకాలుగా తయారు చేస్తున్నారో, నన్ను ఎన్ని రకాలుగా ఉపయోగిస్తున్నారో మీరు జాగ్రత్తగా క్రింది చిత్రాలను గమనించండి...


























ఇక సెలవ్ .......  మీ **పిన్నీసు**

## పజిల్ – 4 సమాధానాలు

నవంబర్ నెలలో విడుదలైన "మాబడి" సంచికలోని పజిల్ కు రెండు రాష్ట్రాలలోని విద్యార్థుల నుండి విశేషస్పందన వచ్చింది. డిసెంబర్ 7వ తేదీ నాటికి అందిన వాటిలో మా "కీ" ప్రకారం సరియైన సమాధానాలు పంపిన వారు:

**B.మోహనా చారి X, ZPHS మాధాపురం,ఖమ్మం జిల్లా(డ్రాలో గెలుపొందిన వారు),**
P.మనీషా X, పచునూర్ కరీంనగర్ జిల్లా ; K.బాలు IX, పెరూరు ;
A.అనిత X,మాధాపురం ; S.విద్య X, కల్లూరు ; P.రమ్య IX, కావలి ;
S.రాము X, నెల్లూరు ; K.సమత X, మధిర ; P.ప్రణవి X, విశాఖ ;
D.రాము X, VR పురం ; K.తనూజ IX,తిరువూరు ; L.కీర్తి X, నిజామాబాద్ ;




గమనిక: బహుమతి అందిన వెంటనే మీ ప్రధానోపాధ్యాయునిచే అందించి,ఫోటోను మాకు పంపగలరు. వచ్చే సంచికలో ప్రచురిస్తాం.



# నేను చేసిన ప్రయోగం



ఈ శీర్షికలో మా బడి విద్యార్థి ఆ నెలలో తాను చేసిన ప్రయోగాన్ని వివరించడం జరుగుతుంది. ఇది ప్రతి విద్యార్థికి ప్రేరణగా ఉంటుందని మా అభిప్రాయం. చాలా మంది విద్యార్థులు ప్రయోగాలను చేస్తున్నప్పటికీ, బడికి క్రమం తప్పకుండా రావడంలో గానీ, క్రమశిక్షణలో గానీ, చదవడంలో గానీ ముందున్న వారికి ముందుగా అవకాశం ఇవ్వడం జరుగుతుంది.

## ఈ నెల ప్రయోగం చేసినవారు: తరణి, దివ్య 7వ తరగతి

హలో ఫ్రెండ్స్! మేము ఈ రోజు మీకు చాలా సులభంగా, తక్కువ ఖర్చుతో సులభంగా విద్యుదయస్కాంతాన్ని తయారుచేసుకోవచ్చో మీకు చెపుతాము, మీరూ ట్రై చేయండి. చేస్తారు కదూ..........

**లక్ష్యం:** సులభంగా విద్యుదయస్కాంతం చేయడం .


**తీసుకున్నవి:** విద్యుత్ బంధకపు పూత వున్న రాగి తీగ, మేకు, బ్యాటరీ, పిన్నులు,








**చేసిన విధానం:**



1. ముందుగా రాగి తీగ తీసుకొని, దానిని మేకు పై పటంలో చూపినట్లు చుట్టాము.
2. రాగి తీగల చివర్లలో పై పూతను తొలగించాము.
3. ఇప్పుడు ప్రక్క పటంలో చూపిన విధంగా రాగి తీగ చివరలను బ్యాటరీకి తగిలించాము. అంతే విద్యుదయస్కాంతం తయారైంది.



4. ఈ అయస్కాంతం చిన్న చిన్న గుండు పిన్నులు, పిన్నీసులు మొదలైన లోహ వస్తువులను ఆకర్షించింది.
   కారణం: విద్యుత్ ప్రవహిస్తున్న తీగ చుట్టలో అయస్కాంత క్షేత్రం ఏర్పడుతుంది. అప్పుడు మేకు అయస్కాంతం గా మారుతుంది. మన నిత్య జీవితంలో దీనిని ఎక్కడెక్కడ ఉపయోగిస్తామంటే ... మోటార్లలో, ఫ్యాన్లలో, మిక్సీ లలో ఇంకా ఇండ్లలో వాడే ఎన్నో వస్తువుల్లో దీనిని వాడుతున్నారు.



**ఈ చిన్ని ప్రయోగాన్ని చేస్తారు కదూ!**

**వచ్చే నెలలో మరో ప్రయోగంతో మళ్ళీ కలుద్దాం....... ఇక సెలవ్**

# సులభంగా గణితం నేర్చుకుందాం!



వి.వేణుగోపాల్ రాజు,SA
ZPHS
RAJESWARAPURAM

మన పాఠశాలల్లో చాలా మంది విద్యార్థులకు గణితంలో చతుర్విధ ప్రక్రియలు సరిగా రావడం లేదు. వాటి కోసం రకాల కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకుండా పోతుంది. గణితం వచ్చిన వాడికి అన్ని సబ్జెక్టులు సులభంగా వస్తాయని ఎన్నో పరిశోధనలలో తేలింది. చిన్న చిన్న టెక్నిక్స్ తో పెద్ద పెద్ద లెక్కలను సులువుగా ఎలా చేయవచ్చో ఈ శీర్షిక ద్వారా పిల్లలకు చేరితే మనం కొంత వరకు విజయం సాధించిన వారమౌతాం.

కాబట్టి ఈ శీర్షికలో ప్రతి నెలా గణిత చతుర్విధ ప్రక్రియలలో ఏదో ఒక దానికి చిట్కాలను వివరించడం జరుగుతుంది.

## 11చే భాగించడం ఇంత సులభమా!

$24586 \div 11$ విలువ ఎంత అనగానే "అబ్బో అంత పెద్ద లెక్క వెంటనే ఎలా చెబుతారు" అని అంటారు కదా! కానీ చాలా సులభంగా చెప్పవచ్చు . అదెలా అంటారా.... (గత నెల తరువాయి)

ఉదాహరణ 2

$356 \div 11 = ?$

గత నెలలో ఉదాహరణ 1 లాంటి వాటిని సులభంగా ఎలా చేయాలో తెలుసుకున్నాం. ఈ నెలలో ఉదాహరణ 2 లాంటి వాటిని గురించి నేర్చుకుందాం. వచ్చే నెలలో మరొక చిట్కా చూద్దాం.

ఉదాహరణ 2 ని చూద్దాం

356 ని 11చే భాగిస్తే మనకు వచ్చే భాగఫలం ఎంత సులభంగా వేయవచ్చో చూద్దాం.

భాగఫలంలో మొదట ఎడమ వైపున ఉన్న అంకె అంటే '3' వస్తుందన్నమాట.

ఇక భాగఫలంలో తర్వాత వచ్చే అంకె ఏమిటంటే $5-3=2$(ఎడమ నుండి రెండవ అంకె – మొదటి అంకె)

అంతే మన భాగఫలం వచ్చిందన్నమాట. అంతే మన భాగ ఫలం '32' అన్నమాట.

మరి శేషం లేదా అంటారేమో. అక్కడికే వస్తున్నా.

మనకు వచ్చే శేషం ఎంతంటే $6-2=4$ (ఒకట్ల స్థానంలోని అంకె – భాగఫలంలోని రెండవ అంకె)

అంటే 356 ని 11 చే భాగిస్తే వచ్చే భాగఫలం 32, శేషం 4 అన్నమాట. ఇలా ఎన్ని అంకెల సంఖ్యనైన భాగించవచ్చు.

ఈజీగా ఉందా! వచ్చేనెల మరో చిట్కాతో మళ్ళీ కలుద్దాం. ఇక సెలవ్. మీ **వేణుగోపాల్ రాజు**

మన జాతీయ భాష అయిన హిందీ ని మనం తప్పనిసరిగా నేర్చుకోవాలి. అప్పుడే మనం ఈ దేశంలో ఏ మూలకు వెళ్ళినా బ్రతకగలం. కనీసం రోజుకు రెండు మూడు పదాలైనా నేర్చుకోవాలి. అందులో భాగంగా జోక్స్ తో ప్రారంభిద్దామని అనుకున్నాను. వీటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చెయ్యండి.

## हिन्दी चुटकुले



वाणी कुमारी, यस.ए.
जि.प.उ.पा.राजेश्वरापुरम

1. Teacher : Class में किसी से लड़ाई झगड़ा नहीं करना चाहिए...? जानते हो क्यों?
   Dabbu : क्योंकि,पता नहीं Exam में कब किसके पीछे बैठना पड़ जाए....
2. मास्टर जी : अगर पृथ्वी के अंदर LAVA है तो बाहर क्या है ?
   संजू : मास्टर जी बाहर ओप्पो और VIVO है

# అద్భుతయంత్రం




డి.జయమ్మ, SA
ZPHS RAJESWARAPURAM





**మన శరీరం మాంసపు ముద్దతో తయారైన ఒక అద్భుత యంత్రం. ఈ యంత్రంలో అనేక వ్యవస్థలున్నాయి.**

**అవి, జీర్ణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, రక్త ప్రసరణ వ్యవస్థ, కండర వ్యవస్థ, అస్థి పంజరవ్యవస్థ, నాడీ వ్యవస్థ, శోష రస వ్యవస్థ, అంతస్రావి వ్యవస్థ, ప్రత్యుత్పత్తి వ్యవస్థ, విసర్జన వ్యవస్థ, వ్యాధినిరోధక వ్యవస్థ. గత నెలలో చెప్పినట్లు ఒక్కొక్క అవయవ వ్యవస్థ గూర్చి ఒక్కొక్క నెల వివరంగా తెలుసుకొందాం. గత నెల వరకు జీర్ణ వ్యవస్థ గురించి తెలుసుకున్నాం కదా!**

**ఈ నెలలో మనం మన శ్వాస వ్యవస్థ గురించి తెలుసుకుందాం.**

మనకు శ్వాస ఎంతో ముఖ్యమైనది.శ్వాస క్రియ అనగా మనకు, మన పరిసరాలకు మధ్య జరిగే వాయువుల అంతర మార్పు.

మన శరీరానికి అవసరమైన ఆక్సీజన్ ను వాతావారణం నుండి శరీరంలోనికి చేర్చి, శరీరంలో అనవసరమైన(వ్యర్థ పదార్థమైన) కార్బన్ డై ఆక్సైడ్ ను తిరిగి వాతావరణంలోనికి వదిలిపెట్టే ప్రక్రియ.




మన శ్వాస వ్యవస్థను రెండు భాగాలుగా చెప్పుకోవచ్చు.


1. పై శ్వాస అవయవాలు (ఊర్థ్వ శ్వాస నాళము)
2. క్రింది శ్వాస అవయవాలు (అధ: శ్వాస నాళము)

**ఊర్థ్వ శ్వాస నాళము:**

ఇందులో ముక్కు(నాసిక), నాసికారంధ్రాలు, సప్తపద(Pharynx), స్వరపేటిక(Larynx) వుంటాయి.

**అధ: శ్వాస నాళము:** ఇందులో వాయునాళము,శ్వాస నాళము(Bronchi),శ్వాస నాళికలు(Bronchioles),ఊపిరితిత్తులు ఉంటాయి.

శ్వాస క్రియ రెండు విధములు: ఉచ్వాసము (గాలిని లోనికి పీల్చుట), నిచ్వాసము(గాలిని బయటకు వదులుట) ఈ రెండింటిని కలిపి శ్వాస క్రియ అంటారు.




మనం ఇప్పుడు పై శ్వాస వ్యవస్థ లోని అవయవాల గురించి తెలుసుకుందాం.

**ముక్కు(నాసిక – NOSE):** ఇది మనకు వాసనను తెలిపే జ్ఞానేంద్రియము. ఇది కార్టిలేజ్ తో నిర్మితమైన త్రిభుజాకార నిర్మాణం.ముక్కు బయట రెండు బాహ్య రంధ్రాలను కలిగివుండి ఇవి లోపల నాసికాకుహరంలోనికి తెరుచుకొని, ముక్కుని రెండు భాగాలు చేస్తున్న నిర్మాణాన్ని "నాసల్ సెప్టం" అంటారు.

**ముక్కు యొక్క విధులు:**

1.వాసనను గ్రహిస్తుంది. 2. దీనిలోని వెంట్రుకలు గాలి పీల్చినపుడు దుమ్ము ధూళి, బాక్టీరియా లోనికి పోకుండా అడ్డుకుంటాయి. 3. ముక్కు లోపలి పొర "మ్యూకస్" పీల్చిన గాలిని తేమగా ఉండేటట్లు చేస్తుంది. 4. ముక్కు లోని సీలియేటెడ్ మ్యూకస్ మెంబ్రేన్ పీల్చిన గాలిని ఫిల్టర్ చేస్తుంది.

**ఇక సెలవ్**

**మీ జయమ్మ**

# జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా...





Md.సుజాత్ అలీ, SA
ZPHS రాజేశ్వరపురం

## శ్రీనివాస రామానుజన్ గురించి...

**మన లెక్కల పుస్తకంపై కనపడే గణిత శాస్త్రవేత్త గురించి మరియు వారు ప్రపంచానికి అందించిన గణిత సేవల గురించి తెలుసుకుందామా !!!**

పిల్లలూ! మనందరికీ తెలుసు ఈనెలలో గణితానికి సంబందించిన ఒక ప్రత్యేకత ఉంది అని, అదే December 22న మనం ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటున్నాము. ఎందుకంటే ఆరోజున ప్రపంచ ప్రసిద్ధ గణితశాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ గారి పుట్టినరోజు కదా! ఆయన మన దేశం వాడే తెలుసుగా! అందుకే మనం ఈ నెలలో అతని గురించి తెలుసుకుందాం...




**శ్రీనివాసరామానుజన్ అయ్యంగార్ (డిసెంబర్ 22, 1887 - ఏప్రిల్ 26, 1920)** : భారతదేశానికి చెందిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. ఇతడికి పది సంవత్సరాల వయసులోనే గణితశాస్త్రంతో అనుభందం ఏర్పడింది. చిన్న వయసులోనే గణితంపట్ల ఆసక్తి కనపరిచేవాడు. ఆ వయసులోనే త్రికోణమితిమీద రాసిన పుస్తకాలను వంట పట్టించుకున్నాడు. పదమూడు సంవత్సరాలు నిండే సరికల్లా ఆపుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాకుండా తను సొంతంగా సిద్ధాంతాలు కూడా రూపొందించడం ప్రారంభించాడు.

**జీవిత విశేషాలు – బాల్యం:**



రామానుజన్ డిసెంబర్ 22, 1887 నాడు తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్ పట్టణములో ఆయన అమ్మమ్మ ఇంట్లోజన్మించాడు. రామానుజన్ తండ్రి కె శ్రీనివాస అయ్యంగార్ ఒక చీరల దుకాణంలోగుమస్తాగా పని చేసేవారు. ఈయన తంజావూరు జిల్లాకి చెందినవారు. తల్లి కోమలటమ్మాళ్ గృహిణి.వీరు కుంభకోణం అనే పట్టణంలో, సారంగపాణి వీధిలో, దక్షిణ భారతదేశసాంప్రదాయ పద్ధతిలో నిర్మించబడ్డ ఒక పెంకుటింట్లో నివాసం ఉండేవారు. పక్కన మీరు రామానుజన్ నివసించిన ఇంటిని చూడవచ్చు.

దీనిని ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. డిసెంబర్ 1889 లో రామానుజన్కు మశూచి (అమ్మవారు) వ్యాధి సోకింది. కానీ తంజావూరు జిల్లాలోని ఈ వ్యాధి సోకి మరణించిన చాలామంది లాగా కాకుండా బ్రతికి బయట పడగలిగాడు. కుంభకోణం లోని కంగయాన్ ప్రాథమిక పాఠశాలలో చేరాడు. నాన్న తరుపు తాత చనిపోవడంతో రామానుజన్ను మళ్ళీ మద్రాసులో నివాసం ఉంటున్న తల్లి తరుపు తాత దగ్గరికి పంపించారు. కానీ అతనికి మద్రాసులో పాఠశాల నచ్చలేదు. తరచూ బడికి ఎగనామం పెట్టేవాడు. అతని తాత, అమ్మమ్మలు రామనుజన్ బడిలో ఉండేటట్లుగా చూసేందుకు వీలుగా ఒక మనిషిని కూడా నియమించారు. కానీ ఆరు నెలలు కూడా తిరగక మునుపే మళ్ళీ కుంభకోణం పంపించేశారు. రామానుజన్ తండ్రి రోజంతా పనిలో లీనమవడం మూలంగా చిన్నప్పుడు అతని బాధ్యతలు తల్లే చూసుకొనేది. కాబట్టి తల్లితో చాలాగాఢమైన అనురాగం కలిగి ఉండేవాడు. ఆమె నుంచి రామానుజన్ సంప్రదాయాల గురించి, పురాణాల గురించి తెలుసుకున్నాడు. పది సంవత్సరాల వయసు లోపలే ఆంగ్లము, తమిళము, భూగోళశాస్త్రం, గణితంలో ప్రాథమిక విద్య పూర్తి చేశాడు. మంచి మార్కులతో జిల్లాలో అందరికన్నా ప్రథముడిగా నిలిచాడు. 1898 లో రామానుజన్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో చేరాడు. ఈ పాఠశాలలోనే మొట్టమొదటి సారిగా గణితశాస్త్రంతో (formal mathematics) పరిచయం

ఏర్పడింది.1909, జులై 14వ తేదీన రామానుజన్ కు జానకి అమ్మాళ్ అనే తొమ్మిదేళ్ళబాలికతో వివాహమైంది. (అప్పట్లో బాల్య వివాహాలు ఉండేవి) తరువాత ఉద్యోగ ప్రయత్నాలు ఆరంభించాడు.

## గణితశాస్త్రజ్ఞులచే గుర్తింపు

అప్పట్లో కొత్తగా ఒక గణిత శాస్త్ర సమాజాన్ని ఏర్పరిచిన డిప్యూటీ కలెక్టర్ రామస్వామిని రామానుజన్ కలుసుకున్నాడు. ఆయన పని చేసే ఆఫీసులో ఒక చిన్న ఉద్యోగం కోరి ఆయనకు తాను గణితం మీద రాసుకున్న నోటు పుస్తకాలను చూపించాడు. వాటిని చూసిన అయ్యర్ తనరచనల్లో ఇలా గుర్తు చేసుకున్నాడు.

"ఆ నోటు పుస్తకాలలోని అపారమైన గణిత విజ్ఞానాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. అంతటి గొప్ప విజ్ఞానికి ఈచిన్న రెవెన్యూ విభాగంలో ఉద్యోగం ఇచ్చి అవమాన పరచలేను"

తరువాత రామస్వామి రామానుజన్‌కు కొన్ని పరిచయ లేఖలు ఇచ్చి మద్రాసులో తనకు తెలిసిన గణిత శాస్త్రవేత్తల దగ్గరకు పంపించాడు. అతని పుస్తకాలను చూసిన కొద్ది మంది అప్పట్లో నెల్లూరు జిల్లా కలెక్టరుగా పనిచేస్తున్న రామచంద్రరావు దగ్గరకు పంపించారు. ఈయన భారతీయ గణిత శాస్త్ర సమాజానికి కార్యదర్శి కూడా. రామచంద్రరావు కూడా రామానుజన్ పనితనం చూసి అబ్బురపడ్డాడు. అసలు అవి అతని రచనలేనా అని సందేహం కూడా వచ్చింది. అప్పుడు రామానుజన్ తాను కలిసిన ఒక బొంబాయి ప్రొఫెసర్సల్డానా గురించి, అతని రచనలు ఆ ప్రొఫెసర్ కు కూడా అర్థం కాలేదని చెప్పాడు

## ఆంగ్ల గణితశాస్త్రవేత్తలతో పరిచయం

నారాయణ అయ్యర్, రామచంద్రరావు, E.W. మిడిల్‌మాస్ట్ మొదలైన వారు రామానుజన్ పరిశోధనలను ఆంగ్ల గణితశాస్త్రవేత్తలకు చూపించడానికి ప్రయత్నించారు. లండన్ యూనివర్సిటీ కాలేజీకి చెందినఎం.జే.ఎం. హిల్ అనే గణితజ్ఞుడు రామానుజన్ పరిశోధనల్లో కొన్ని లోపాలున్నాయనివ్యాఖ్యానించాడు. హిల్ రామానుజన్ ను విద్యార్థిగా స్వీకరించేందుకుఅంగీకరించలేదు గానీ, రామానుజన్ పరిశోధనలపై మంచి సలహాలు మాత్రం ఇచ్చారు

## రామానుజన్ పై ఇతర గణిత శాస్త్రవేత్తల అభిప్రాయాలు

రామానుజన్ ఆ కాలంలోసుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజసిద్ధమైనగణిత మేధావులతో పోల్చదగిన వాడు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించిప్రోత్సహించిన హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమసేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం.

## ఇంగ్లండు జీవనం

1914 మార్చి 17 నరామానుజన్ ఇంగ్లండుకు ప్రయాణమయ్యాడు. శాకాహారపు అలవాట్లు గలరామానుజన్ ఇంగ్లండులో స్వయంపాకం చేసుకునేవాడు. సరిగ్గా తినకపోవడంమూలాన, నిరంతర పరిశోధనల వల్ల కలిగిన శ్రమ వలన, ప్రతికూల వాతావరణ పరిస్థితులప్రభావం వలనా చాలా తీవ్రమైన పరిశ్రమ చేసి 32 పరిశోధనా పత్రాలు సమర్పించాడు.శరీరం క్రమంగా వ్యాధిగ్రస్తమైంది. తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నపుడు కూడా హార్డీకి 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేశాడు. ఈసంఘటన గురించి హార్డీ ఇలా చెప్పాడు.

నేనోసారి రామానుజన్‌ను చూసేందుకు ట్యాక్సీలో వెళ్ళాను. దాని నంబరు 1729.ఈ నంబరు చూట్టానికి డల్‌గా కనిపిస్తోంది ఇది దుశ్శకునమేమీ కాదుగదా అని అన్నాను. అప్పుడు రామానుజన్ "కాదు, ఇది చాలా ఆసక్తికరమైన సంఖ్య; రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేరువేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో ఇది అన్నిటికంటే చిన్నది"అని అన్నాడు.

వీటిని ట్యాక్సీ క్యాబ్ సంఖ్యలు అంటారు. గణితంపై ఆయనుకున్న అవ్యాజమైన అనురాగానికి, అంకిత భావానికి ఇది నిదర్శనం.

రామానుజన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చాడు. బొద్దుగా, కొంచెం నల్లగా కనిపించే రామానుజన్ ఇంగ్లండు నుంచి పాలిపోయి, అస్థిపంజరం వలే తిరిగి రావడం చూసి ఆయన అభిమానులు చలించిపోయారు. అనేక రకాల వైద్య వసతులు కల్పించినా ఆయన కోలుకోలేక పోయాడు. దాంతో ఆయన 1920, ఏప్రిల్ 26న పరమపదించాడు.

శుద్ధ గణితంలో నంబర్ థియరీలోని ఇతని పరిశోధనలు, స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనల వంటి ఆధునిక విషయాలలో ఉపయోగ పడుతూ ఉన్నాయి. రామానుజన్ చివరిదశలో మ్యాక్-తీటా ఫంక్షన్స్ పైచేసిన పరిశోధనలు చాలా ప్రసిద్ధమైనవి. ఆయన ప్రతిపాదించిన కొన్ని అంశాలు కొన్ని ఇప్పటికీఅపరిష్కృతం గానే ఉండటం విశేషం.

**వ్యక్తిత్వం**

రామానుజన్ చాలా సున్నితమైన భావాలతో, మంచి పద్ధతులు కలిగి, బిడియస్తుడిగా ఉండేవాడు. ఆయన కేంబ్రిడ్జిలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని గడిపాడు.ఆయన జీవిత చరిత్రను రాసిన మొట్టమొదటి రచయిత ఆయన్ను శుద్ధ సాంప్రదాయవాదిగా పేర్కొనడం జరిగింది. భగవంతునిచే ప్రాతినిధ్యం వహించబడని ఏ ఆలోచన కూడా సూత్రంకానేరదు అని అప్పుడప్పుడూ అంటుండేవాడు.





రామానుజన్ అన్ని మతాలు ఒకటిగా నమ్మేవాడని హార్డీ ఒకసారి పేర్కొన్నాడు.

రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళనాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను తమిళనాడు రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది.

2012లోఅప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు రామానుజన్ పుట్టినరోజును **జాతీయ గణిత దినోత్సవం**గా ప్రకటించారు.

అప్పటి నుండి ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా **డిసెంబర్ 22న గణిత దినోత్సవాన్ని** జరుపుకుంటున్నాం.



లండన్ కేంబ్రిడ్జి లో దిగిన ఫోటో,మధ్యలో ఉన్నది రామానుజన్, అతని ఎడమవైపు జి.హెచ్.హార్డీ

**ఇక సెలవు....** మీ **అలీ**



# మీకు తెలుసా?




## విమానంలో బ్లాక్ బాక్స్ ఏ రంగులో వుంటుందో.... మీకు తెలుసా..?

విమాన ప్రమాదాలను కారణాలను తెలుసుకోవడానికి, దర్యాప్తును సులభతరం చేయడానికి ప్రతి విమానంలో ఉండే ఎలక్ట్రానిక్ రికార్డింగ్ పరికరం. దీనిని మిస్‌నోమర్ బ్లాక్ బాక్స్ అని కూడా పిలుస్తారు. పేరుకు **'బ్లాక్ బాక్స్'** ఐనప్పటికీ ఇది మాత్రం **'నారింజ'(ORANGE)** రంగులో మెరుస్తూ వుంటుంది.

ప్రతి విమానంలో రెండు వేర్వేరు రికార్డింగ్ పరికరాలు ఉంటాయి. ఒకటి FDR అంటే ఫ్లైట్ డేటా రికార్డర్, మరొకటి CVR అంటే కాక్ పిట్ వాయిస్ రికార్డర్. ఫ్లైట్ డేటా రికార్డర్ సెకనుకు అనేకసార్లు సేకరించిన డజన్ల కొద్దీ వివరాలను రికార్డింగ్ చేయడం ద్వారా విమాన చరిత్రను సంరక్షిస్తుంది; కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సివిఆర్) పైలట్ల సంభాషణతో సహా కాక్‌పిట్‌లోని శబ్దాల చరిత్రను సంరక్షిస్తుంది. రెండు పరికరాలను ఒకే యూనిట్‌లో కలపవచ్చు. FDR మరియు CVR కలిసి, సాక్ష్యం ఇస్తాయి, విమానం యొక్క విమాన చరిత్రను వివరిస్తూ, తరువాత జరిగే దర్యాప్తులో సహాయపడతాయి. వీటిని అంతర్జాతీయ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ పర్యవేక్షిస్తుంది. ఇవి తీవ్రమైన విమాన ప్రమాదంలో ఎదురయ్యే పరిస్థితులను తట్టుకోగల సామర్థ్యం కలిగి ఉండాలి. ఈ కారణంగా, ఇవి సాధారణంగా యూరోకా ED-112 ప్రకారం 3400 గ్రా మరియు 1,000 ° C (1,830 ° F) కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను తట్టుకోగలవు. 1967 నుండి యునైటెడ్ స్టేట్స్లో వాణిజ్య విమానాలలో వీటిని తప్పనిసరి చేసింది.



# తెలుసుకుందామా!



వీరాంజనేయులు, SA
ZPHS RAJESWARAPURAM

**ఈ శీర్షికలో మనం ప్రతి నెలా సాంఘిక శాస్త్రానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా "ఐక్యరాజ్యసమితి" గురించి తెలుసుకుంటున్నాం. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి యొక్క అంగాలు, అవి చేసే కార్యక్రమాలను గురించి మనం ప్రతి ఒక్కరం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. గత నెలలో సాధారణ సభ గురించి తెలుసుకున్నాం కదా! మరి ఈ నెలలో ........ ఇక చదవండి.**

**గత సంచిక తరువాయి......**



**సచివాలయం:** ఐక్యరాజ్య సమితి రోజువారి కార్యకలాపాలను ఇది నిర్వహిస్తుంది. భద్రతామండలి సిఫార్సుపై, సాధారణ సభ ఆమోదంతో ఐదేండ్ల పదవీకాలానికి ప్రధాన కార్యదర్శి నియమించబడతాడు.

ఐదేండ్ల పదవీకాలం పూర్తైన తర్వాత మళ్ళీ తిరిగి ఎన్నికయ్యే అవకాశం వుంది. భద్రతామండలి ప్రమేయం లేకుండా సాధారణ సభ ప్రధాన కార్యదర్శి పదవీకాలాన్ని పొడిగించవచ్చు.

-1998 నుంచి సచివాలయం డిప్యూటీ సెక్రటరీ జనరల్ పదవిని సృష్టించారు. తొలి డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా లూయిస్ ఫ్రిచెట్ట (కెనడా) ఎన్నికైంది.

- సచివాలయ ప్రధాన కార్యదర్శే ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి. ఇతని ఆధ్వర్యంలో 20 వేల మంది ఉద్యోగులు పనిచేస్తూ ఉంటారు.

ఇప్పటివరకు ప్రధానకార్యదర్శులు గా పనిచేసినవారు

| పేరు | దేశం | కాలం |
|---|---|---|
| ట్రిగ్వేలీ | నార్వే | 1946 – 52 |
| డాగ్ హామర్ జోల్డ్ | స్వీడన్ | 1953 – 61 |
| యు థాంట్ | మయన్మార్ | 1961 – 71 |
| కర్ట్ వాల్డీం | ఆస్ట్రియా | 1972 – 81 |
| జేవియర్ పెరేజ్ డిక్యులర్ | పెరూ | 1982 – 91 |
| బౌత్రోస్ ఘలీ | ఈజిప్ట్ | 1992 – 96 |
| కోఫీ అన్నన్ | ఘనా | 1997 – 2006 |
| బాన్ కీ మూన్ | దక్షిణ కొరియా | 2007 – 2016 |
| అంటోనియో గుటర్స్ | పోర్చుగల్ | 2016 – ఇప్పటి వరకు |



అంటోనియో గుటర్స్

పై ప్రధాన కార్యదర్శులలో రాజీనామా చేసిన ఏకైక వ్యక్తి ట్రిగ్వేలీ, పదవిలో వుండగా మరణించిన ఏకైక ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ జోల్డ్(1961 లో విమాన ప్రమాదంలో మరణించారు). మరణానంతరం 1961 లో హామర్ జోల్డ్ కి నోబెల్ శాంతి బహుమతి ప్రకటించారు. ఐక్యరాజ్యసమితికి మరియు కోఫీ అన్నన్ కి కలిపి 2001 లో నోబెల్ శాంతి బహుమతి ప్రకటించారు.

వచ్చే నెల మరో దాని గురించి...

ఇక సెలవ్.....

మీ **వీరాంజనేయులు**






K.శ్రీనివాస్, PGHM
ZPHS వెంకటేశ్వర నగర్
చింతపల్లి (మం)
నల్లగొండ జిల్లా.

# బొమ్మలు వేయడం ఎలా?

హాయ్ పిల్లలూ! ముందుగా మీ అందర్నీ మెచ్చుకోవాలి. ఎందుకో అర్థం అయిందనుకుంటా. మీరు బొమ్మలు వేయడం ప్రారంభించారు.


అమ్మ ఒడి నుండి బడికి, బడి నుండి గుడికి, గుడి నుండి ఇంటికి తిరిగి వచ్చేలోపే మనకు ఎన్నో తెలిసీ తెలియని విషయాలు ఏమాత్రం ఖర్చు లేకుండా నేర్పబడే దేవుని బడి మన చుట్టూ వున్న ప్రకృతి. ఆ ప్రకృతిలోని ఎన్నో దృశ్యాల్ని మనం మరిచిపోలేం. మన మనసుకు నచ్చిన అలాంటి మనోహర దృశ్యాల్ని అందంగా బంధించేదే ఈ చిత్రలేఖనం. మాటల ద్వారా వ్యక్త పరచలేని భావాలను దీని ద్వారా ప్రతి ఒక్కరికీ అర్థం అయ్యే రీతిలో చూపించవచ్చు. మీరు మీ జీవితంలో ఇప్పటికే ఎన్నో బొమ్మలను వేసివుంటారు. మీకు బొమ్మలు వేయడంలో మెళకువలు తెలియకుండానే వేయగలిగారు కదా! ఇక మెళకువలు తెలిస్తే ఎంత అద్భుతంగా వేస్తారో ఆలోచించండి. జీవితంలో ఎంత గొప్పవారు కావాలనుకున్నా "అ ఆ" లు రానిదే ఏమీ కాలేరు.ఔనా! "అ" అంటే "అనుకరణ", "ఆ" అంటే "ఆలోచన". చిన్నప్పుడు అక్షరాభ్యాసం చేసినపుడు "అ"తో అనుకరణ చేస్తాం. పెద్దయ్యాక అర్థవంతమైనపనులు చేయడానికి "ఆ" తో ఆలోచనలు చేస్తాం. రేపటి పెద్దపెద్ద కళాఖండాలు కావచ్చు. ఆలస్యం దేనికి కానివ్వండి. నాకు బొమ్మలు వేయడం రాదు అని దిగులు పడాల్సినవసరం లేదు. ముందుగా పెన్సిల్ తో మీరు మీ పేరును చక్కగా రాసుకోగలితే చాలు. మీరు బొమ్మలు వేసేయగలరు. ఎలా అంటే అక్షరాలు రాయడానికి ఉపయోగించే వంపులు తిప్పే గీతలే బొమ్మలు అవుతాయి. మనకు తెలిసిన గీతల్ని రకరకాల ఆకారాలకు అనుగుణంగా అటు ఇటుగా కలిపితే చాలు అవే మంచి మంచి బొమ్మలు అయిపోతాయి. తప్పనిసరిగా కోరిక, తీరిక, ఓపిక వుంటే ఏ పనినైనా సాధించవచ్చు. వీటితోపాటు పెన్సిలు, రబ్బరు, రంగులు, కాగితాలు, బ్రష్ లు, నీళ్లు పెట్టుకున్నారు కదా..... మరి ఇంకెందుకాలస్యం ఈరోజ నుంచి అదేనండీ..... ఇప్పటి నుండే నేర్చుకుందాం.



మీరు ఇప్పుడు ప్రపంచభాష తెలుసుకోబోతున్నారు. నిజమే! ప్రపంచంలో ఒకరి భాష ఒకరికి అర్థం కాకపోయినా అర్థవంతంగా భావాన్ని చెప్పగలిగే భాషే ఈ చిత్రలేఖనం. మన చుట్టూ ఉన్న ప్రపంచంలోని ప్రతి వస్తువు ప్రక్కన ఉన్న ప్రధాన రూపాల నుండి ఉద్భవించినవే. భాషకు అక్షరాలే అవసరమైతే, బొమ్మలకు ఆకారాలే ఆధారం. "గుండ్రని ఆకారం" తో చక్రం పుట్టి మానవ చరిత్ర గమనాన్నే మార్చేసింది.

అంతే కాదు బొమ్మలు గీయడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చదివిన, విన్న విషయాలు సులభంగా అర్థం అవుతాయి. ప్రతి నెలా ఒక బొమ్మను సులభంగా ఎలా గీయాలో నేర్చుకుందాం....

**ఈ నెల బొమ్మ**



## మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా

# స్పెషల్ స్టోరీ




అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబరు 10న ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఐదేళ్ళకోసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మానవ హక్కులకు సంబంధించిన వారికి ఇచ్చే పురస్కారం, అలాగే అత్యున్నత నోబెల్ బహుమతి అందుకున్న వారిని ఆ రోజున సత్కరిస్తారు. ఐక్యరాజ్యసమితి యొక్క ప్రధాన విజయాలలో ఇది ఒకటి.

**వివక్షత లేనటువంటి మానవ సమాజ నిర్మాణమే ఈ అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ లక్ష్యం**

ప్రతి సంవత్సరం మానవ హక్కుల దినోత్సవం మానవ హక్కుల సమస్యల వైపు దృష్టిని ఆకర్షించే ఒక నిర్దిష్ట లక్ష్యంతో జరుపుకుంటారు. ఈ సంవత్సరం(2019) మానవ హక్కుల దినోత్సవం యొక్క థీమ్ (నేపథ్యం) "యువకులు మానవ హక్కుల కోసం నిలబడండి(యూత్ స్టాండ్ అప్ ఫర్ హ్యూమన్ రైట్స్)".

**ప్రారంభం:**



మానవ హక్కుల లోగో (2011, సెప్టెంబర్ 23న న్యూయార్క్ లో ఆవిష్కరించారు

1948, డిసెంబరు 10న ఐక్యరాజ్య సమితి విశ్వమానవ హక్కుల ప్రకటన చేసింది. అందువల్ల డిసెంబర్ 10వ తేదీని అంతర్జాతీయ మానవహక్కుల దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడంకోసం కోర్టులతోపాటు మానవ హక్కుల కమిషన్‌లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

**మన దేశంలో...**

క్రీ.శ.1215లో ఇంగ్లండ్ అప్పటి రాజు జాన్ విడుదల చేసిన 'మాగ్నా కార్టా' మొట్టమొదటి మానవ హక్కుల ప్రకటన నుండే భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు రూపొందాయి. 1993లో రూపొందిన మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1994, జనవరి 8నుండి అమలులోకి వచ్చింది

**ఈ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత:**

మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా ప్రజల యొక్క శారీరక, సాంస్కృతిక మరియు సాంఘిక సంక్షేమాన్ని మెరుగుపరచడం. మానవ హక్కుల దినోత్సవాన్ని మనం ఎందుకు జరుపుకోవాలో మనందరం తెలుసుకోవాలి. **ముఖ్య లక్ష్యాలు :**

- ప్రజలలో మానవ హక్కుల గురించి అవగాహన పెంచడానికి మరియు ప్రోత్సహించడానికి.
- మొత్తం మానవ హక్కుల పురోగతి కోసం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య ప్రయత్నాలకు ప్రాముఖ్యత ఇవ్వడం.
- మానవ హక్కుల యొక్క విభిన్న సమస్యలపై చర్చించడానికి ప్రజలను ఒకచోట చేర్చడం.
- వేడుకల్లో మరియు రాజకీయ చర్చల్లో పాల్గొనడానికి మైనారిటీలు, మహిళలు, పేద ప్రజలు, యువత, వికలాంగులు మరియు స్వదేశీ ప్రజల వంటి వివిధ సమూహాలను ప్రోత్సహించడం.



మానవ హక్కుల ధ్రువీకరణ మరియు నేషనల్ అసెంబ్లీ చే ఆమోదం పొందిన పౌరుడు, ఫ్రాన్స్ 1789 ఆగస్టు 26.

ప్రతి ఒక్కరూ వారి నిజమైన హక్కులను పొందడానికి ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. UN మానవ హక్కుల కార్యాలయం మరియు భాగస్వాములు మానవ హక్కులపై అవగాహన పెంచడానికి వేర్వేరు కార్యక్రమాలను నిర్వహిస్తారు మరియు మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన సూత్రాలను అనుసరించడానికి ప్రజలను చైతన్యం చేస్తారు.

పిల్లలతో పాటు టీనేజర్‌లకు వారి మానవ హక్కుల గురించి సూచించే లక్ష్యంతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ రోజున కొంతమంది మానవ హక్కులు గుర్తించబడని లేదా గౌరవించబడని ప్రాంతాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి నిరసన కార్యకలాపాలు చేస్తారు

హక్కును సృష్టించింది మనమే! కాలరాసేది మనమే! మనిషిగా పుట్టినందుకు మనిషికి కొన్ని హక్కులున్నాయి. ఈ హక్కులను కూడా సృష్టించింది మనమే....ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు కాలరాసేది మనమే!

- మనలో ఎంత మందికి మన మానవ హక్కుల గురించి తెలుసు?
- బాల్యం నుండి వృద్ధాప్యం వరకూ మానవ హక్కుల అణచివేత ఎలా జరుగుతుందో మనకు తెలియదా?
- జీవించే హక్కు అతి ముఖ్యమైనది....అసలు స్వేచ్ఛగా తమ ఆశలకు అనుగుణంగా జీవించగలిగే వ్యక్తులు ఎంతమంది?
- వివక్ష లేని మానవ సమాజ నిర్మాణం అనే అత్యుత్తమ లక్ష్యంతో మానవ హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపబడుతుంది.
- ఈ లక్ష్యాన్ని మన జీవితాల్లో ఆపాదించుకోగలుగుతున్నామా?
- మన హక్కుల గురించి మనకు తెలిసి మసలుకుంటున్నామా?
- మానసికంగా, శారీరకంగా చిత్రహింసలు అనుభవించే వారిని అడిగితే తెలుస్తుంది.
- భావ స్వాతంత్ర్యం కూడా మానవ హక్కుల్లో ఒక హక్కని ఎంత మందికి తెలుసు?
- తమ భావాలను నిస్సంకోచంగా బయటకు చెప్పలేక నియంతృత్వాన్ని భరించే వ్యక్తుల హక్కుల పరిస్థితి ఏమిటి?
- బయటికి అడుగు పెడితే తిరిగి ఇంటికి భద్రంగా వస్తామో, లేదో తెలియని మనకు సాంఘిక భద్రత ఉందా?
- పౌరులందరికీ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండే హక్కు నిజంగా ఉంటే, పనుల కోసం కాళ్ళరిగేలా కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరుగుతున్నాం? బల్ల క్రింద చేతులు పెట్టే అధికారులను ఎందుకు పోషిస్తున్నాం?
- ఆరోగ్యకరమైన ఆహారం, భద్రమైన ఇల్లు కలిగి ఉండడం మన హక్కైతే మన దేశం పౌష్టికాహారం కొరవడిన దేశంగా ఎందుకుంది? ఇప్పటికీ సొంత గూడు లేని కోట్ల మంది ప్రజలు కష్టాలు ఎందుకు పడుతున్నారు?
- విద్యా హక్కు నిజంగా అమలు జరుగుతుంటే, బాల కార్మికత్వం క్రింద బాల్యం ఎందుకు హింసించబడుతుంది?

ప్రపంచదేశాలన్నింటిలోనూ మానవ హక్కుల ఉల్లంఘున జరుగుతుందన్నది వాస్తవం.

సంపన్న దేశాల నీడలో, గ్లోబలైజేషన్ భూతాన్ని భరిస్తున్న వెనుకబడిన దేశాల్లో జరిగే మానవ హక్కుల ఉల్లంఘున చాప క్రింద నీరు లాంటిది.

దమన నీతి, దౌర్జన్యం ఎక్కడున్నా, అక్కడ మానవ హక్కుల ఉల్లంఘున జరిగి తీరుతుంది.

హక్కులు, బాధ్యతలు నాణేనికి ఉన్న రెండు ముఖాలు.

వీటిని తెలుసుకొని నడుచుకుంటే సరిపోదు, ఉల్లంఘునను అడ్డుకోవాల్సిందే!

మనందరం ప్రతి సంవత్సరం ఈ కార్యక్రామాలను చేద్దాం.....మన హక్కులను కాపాడుకుందాం....

మీ ఆకు (ఆదిత్య కుమార్)

**అసలు పనిచేయకుండా బద్ధకించే వాడి కంటే ఏదో ఒక పని చేసే వాడే ఉత్తముడు**

# ఈ నెలలో పుట్టిన నేను పెద్దయ్యాక....

హాయ్ ఫ్రెండ్స్! ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకుంటున్న మా విద్యార్థులు వారి మనోభావాలను ఈ శీర్షిక లో తెలియజేస్తారు. ముందుగా వీరికి జన్మదిన శుభాకాంక్షలు. ఐతే ప్రతి నెలా చాలా మంది పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటారు. కాబట్టి వారిలో క్రమం తప్పకుండా బడికి వచ్చే వాళ్ళకు, చదువులో చురుకుగా వుండే వాళ్ళకు, ఆటలలో పాల్గొనే వాళ్ళకు ముందు ప్రాధాన్యత వుంటుంది.



హాయ్ ఫ్రెండ్స్, నాకు మా అమ్మ అంటే చాలాచాలా ఇష్టం. నేను అమ్మను ఎప్పుడూ కష్టపెట్టనని మాటిస్తున్నాను. నేను బాగా చదివి **టీచర్** అయ్యి, మా అమ్మను బాగా చూసుకుంటాను. మీ **M సంగీత,8వ తరగతి.**

ప్రియమైన స్నేహితులకు నా నమస్కారాలు, మా అమ్మ అంటే నాకు చాలా ఇష్టం. నేను మా అమ్మ నాన్నలను భాద పెట్టను. అందుకే నేను బాగా చదువుకొని **టీచర్** అయ్యి, మా అమ్మ నాన్నలకు ఎటువంటి కష్టం రాకుండా బాగా చూసుకుంటాను. - మీ **P.నందిని , 8వ తరగతి**

హాయ్ ఫ్రెండ్స్ అందరికీ నమస్కారం, నేను మా అమ్మ, నాన్నలకు ఎంతో రుణపడి ఉన్నాను. ఎందుకంటే వారే నాజన్మకు కారణం. నేను పెద్దయ్యాక **డాక్టర్** అవుతాను. వారి కష్టాలను తీర్చాలని నా కోరిక. పేద వారికి సేవ చేస్తాను. - మీ **B.నాగరాణి, 8వ తరగతి**









ఫ్రెండ్స్ అందరికీ నమస్కారం, ఈ నెలలో పుట్టున నేను మా అమ్మ నాన్నలకు రుణపడి ఉంటాను. పెద్దయ్యాక **పోలీస్** అయ్యి వారికి ఎటువంటి కష్టాలురాకుండా బాగా చూసుకుంటాను. – మీ **భూమిక, 10వ తరగతి**

హాలో ఫ్రెండ్స్ అందరికీ నమస్కారం, నా పేరు యోగేందర్. నాకు జన్మ నిచ్చిన తల్లికి ఎంతో రుణపడి ఉన్నాను. నేను పెద్దయ్యాక **డాక్టర్** అవుతాను. వారి కష్టాలను తీర్చాలని నా కోరిక. పేద వారికి సేవ చేస్తాను. – మీ **యోగేందర్, 8వ తరగతి,**



# పదాలు పలుకుదాం ఇలా...



K.SHANKAR REDDY, SA
ZPSS RAJESWARAPURAM

హాయ్ ఫ్రెండ్స్ ,

ఇంగ్లీష్ చదవడం వచ్చిన పిల్లలు వాటిని పలకడంలో తప్పులు చేస్తుంటారు. దానికి కారణం వాటిని పలకడం లో మెళుకువ తెలియక పోవడమే. ఈ శీర్షికలో మనం వాటి గురించి ప్రతి నెలా కొంత నేర్చుకుందాం........

ముఖ్యంగా ఇంగ్లీష్ పలికే ధ్వనులకు సంబంధించి హల్లుల శబ్ధం, అచ్చుల శబ్ధం వేరు వేరు గా ఉంటుందని గత నెలలో మనం కొన్ని చూశాం ........ మీరు వాటి ప్రకారం ప్రాక్టీస్ చేసి ఉంటారు. ఈ నెలలో అచ్చులకు సంబంధించినవి కొన్ని ....

## Vowels

- Vowels are classified by how high or low the tongue is, if the tongue is in the front or back of the mouth, and whether or not the lips are rounded

- **High** vowels: [i] [ɪ] [u] [ʊ]
- **Mid** vowels: [e] [ɛ] [o] [ə] [ʌ] [ɔ]
- **Low** vowels: [æ] [a]

- **Front** vowels: [i] [ɪ] [e] [ɛ] [æ]
- **Central** vowels: [ə] [ʌ]
- **Back** vowels: [u] [ɔ] [o] [æ] [a]

## Vowels




మీ - శంకర్ రెడ్డి



# ఇంగ్లీషులో మాట్లాడదాం రండి



G.SRINU, SA
ZPSS RAJESWARAPURAM


హాయ్ ఫ్రెండ్స్!

ఆంగ్ల మాధ్యమం లో చదివే పిల్లలు ఆంగ్లాన్ని స్కూల్ లోనే నేర్చుకొంటారు. మనం వారితో ఇంట్లో తెలుగు లోనే మాట్లాడుతున్నాం. పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడకపోవడానికి ఇది ఒక కారణం. వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం. ఈ నాలుగు ప్రక్రియల ద్వారా మాత్రమే ఒక భాష ను నేర్చుకోగలం. మన స్కూల్స్ లో దీన్ని తలకిందులు చేసి.... అంటే ముందుగా రాయడం తో ఇంగ్లీష్ భాష నేర్పుతారు . అందుకే పిల్లలు సరిగా ఇంగ్లీష్ నేర్చుకోరు. అదేంటి అంటే "మీరు ఇంట్లో కూడా ఇంగ్లీష్ లో మాట్లాడితేనే పిల్లలకు ఇంగ్లీష్ వస్తుంది" అంటారు. అలాంటి గురువులకు ఇలా చెప్పాలి, "తల్లి పిల్లలకు భాష నేర్పించినట్టే, అంటే పిల్లలతో చిన్న చిన్న మాటలతో మాట్లాడడం...... వారు దాన్ని తిరిగి చెప్పేలా చెయ్యడం......బాషా బోధన ఇలా జరగాలి అని."

ఇకపోతే మనం ఇపుడు పైన చెప్పినట్లుగా ముందుగా వినడం, మాట్లాడడం,చదవడం, రాయడం క్రమంలో వెళదాం. మరి మొదటిది వినడం అన్నారు గదా! వినడానికి ఆడియో ఇవ్వకుండా రాసిస్తే ఎలాగా అనుకోకండి. ఆడియో ఇక్కడ ఇవ్వలేం కదా! క్రింద ఇచ్చినవి మీ ప్రక్కన ఇంగ్లీష్ వచ్చిన వారిని చెప్పమనండి, మీరు వినండి, తిరిగి వారితో మాట్లాడండి, ఆ తర్వాత చదవండి, రాయండి. అంతే సింపుల్ గా ఇంగ్లీష్ లో మాట్లాడటం అలవాటు అవుతుంది. చేస్తారు కదూ......................

(గత సంచిక తరువాయి) **బొమ్మలతో మొదలుపెట్టాను. బొమ్మలే మీకు చాలా నేర్పిఉంటాయి. ఆ సంభాషణ కొనసాగిద్దాం........**

**it is** = it's  **is not** = isn't




**దీనిని మీరు ప్రాక్టీస్ చేయండి......**

**వచ్చే నెలలో మళ్ళీ కలుద్దాం....** **మీ శ్రీను**



# కవితలు రాద్దాం రండి.......



**హాయ్ ఫ్రెండ్స్,**

పిల్లలకు భాషా మాధుర్యాన్ని తెలపాలని, వారిలో భాషా నైపుణ్యాన్ని పెంచాలని, భాష పట్ల అభిరుచి పెంచాలని ఈ శీర్షికను ప్రారంభిస్తున్నాం. ఇందులో పిల్లలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాసిన కవితలను ప్రచురించడం జరుగుతుంది. ముఖ్యంగా పిల్లలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. మొదటి సంచిక కాబట్టి ఉపాధ్యాయులవే ఎక్కువగా ఇవ్వడం జరిగింది.



## ఒక ఉష్ణ ప్రవాహం......

**ఎండిన నది**

ఇసుక పర్రలనిండా
అరూపంగా అల్లుకున్న కలలు.
శుశ్క దేహంతో
చెమ్మకై కైమోడ్చిన చేప
పగిలిన కనుగుడ్ల నుండి ఒలికి ఎడారి.
దూరంగా పల్లె తగల బడుతున్నట్టు
ఎండమావుల పొగలు ఎగసి
పడుతున్నాయి.
ముచ్చెమటలు పొక్కిపోతూ చెట్లు
విపత్రంగా బలిబత్తెలుగా నిలుచున్నాయి.

**దూప...**

ఎగ శ్వాస..దిగ శ్వాసలతో ఒహటే దూప
దిగుడు బావుల ముందు
ఏటి చెలమలు ముందు
నీటి కొళాయిల ముందు
మైళ్ళకొద్దీ ప్రణమిల్లిన బొబ్బలెక్కిన
పాదాలు.
మోడు పైన ఒంటరిగా
మొహంవాడిన పిట్టొకటి
మేఘానికొక ఆర్తగీతం పంపింది
అరణ్యం భూమికి చెవియొగ్గి
పాతాళ గలగలలు కొలుస్తుంది.

**నది**

నిన్నటి దాక నీటియవ్వనంతో
తుళ్ళిపడింది
ఇప్పుడేమో వైతరణిని ఆవాహన
చేసుకుంది.
ఉప్పెన తల్లో..ఉప్పెన
వెన్నులోంచి...మన్నులోకి
సర్రున పాకే ఒక నిప్పుల ప్రవాహం

మీ - **గరికపాటి మణీందర్**



## ఓ శిష్యా! .....

నేనిక్కడే వున్నా... ఒక్కడినే ఉన్నా...
నీ కోసమే ఎదురుచూస్తున్నా...
నీ గురించే ఆలోచిస్తున్నా...
నీ వర్తమానాన్ని స్మరిస్తున్నా .....
నీ భవిష్యత్తును కలవరిస్తున్నా...
నీవు నన్ను ఎన్ని మాటలు అన్నా..
నా కన్నీళ్లను చిరునవ్వుతో కప్పివేస్తా...
మన మధ్య బంధాన్ని బలపరుస్తా ...
నీ కోపం వెనుక విధేయతను
తెలుసుకున్నా....
నీ నిశ్శబ్దం వెనుక కారణాన్ని
తెలుసుకున్నా..
నీవు వేసే ప్రతి అడుగు నీ గమ్యంగా
భావిస్తున్నా...
నీవు గడిపే ప్రతి క్షణం నీకు ఆనంద
క్షణమేనని ఆశిస్తున్నా...
తొందరపడి తప్పటడుగులు వేస్తావో...
కంటికి కనిపించి నా కల నిజం చేస్తావో..
భవిష్యత్ కలగానే నిలుస్తావో..
ఆ పైవానికే ఎరుక..

మీ - **ఆకు(ఆదిత్య కుమార్)**



## చదువే మనిషికి జీవము అంతే ...

చక్కని ధ్యాసతో చదువేస్తుంటే చదువు రావాలంతే
చెదరక బెదరక అడుగులు వేస్తే ప్రగతి జరగాలంతే
నింగిన తారల నిత్యం నీవు వెలగాలంతే
దివిలో భువిలో స్వర్గం నీవు కావాలంతే
అమ్మానాన్నల ఆశల శిఖరం చేరాలంతే
గురువుల పేరును నిత్యం నీవు నిలపాలంతే
గుండె గూటిలో జ్ఞాన దీపిక వెలగాలంతే
ఈ ధరణికి పట్టిన చీడ పీడ తొలగాలంతే
చెడు అలవాట్లను చిరుప్రాయంలో వదలాలంతే
మంచిని పెంచే శుభ కార్యాలు చేయాలంతే
ఎంత ఎదిగినా ఒదగకపోతే ఒంటరివే శంకర్
ఎన్నాళ్ళైనా ఆత్మా బంధం కొనసాగాలంతే

మీ - **కొత్త శంకర్ రెడ్డి**

**గెస్ట్ రైటర్**




## నేలతల్లీ! క్షమించు...

నేలతల్లీ!
మమ్మల్ని క్షమించు
నీ అంత ఓర్పు సహనం మాకు అస్సలు లేదు
నీలాంటి చల్లని మనసు
పరోపకార గుణం మాకెక్కడిది
నీ శరీరం నిండా తూట్లు పొడుస్తున్నాం
నీగర్భంలోకి
రసాయనిక ఎరువులతో విషాన్ని పంపుతున్నాం
నీ ఒంటినంతా
ప్లాస్టిక్ పొరలతో కప్పి గొంతులోకి నీరుపోకుండా
అడ్డుకట్టలు వేస్తున్నాము
చెట్లను నరికేసి
నీ శరీరాన్ని కోతకు గురిచేస్తున్నాం
అన్నీ కళ్ళారా చూస్తూనే ఉన్నాం
అన్నీ బాధలు అనుభవిస్తునే ఉన్నాం
తల్లీ! నీకు మేము చేస్తున్న ద్రోహానికి
సకల ప్రాణికోటి మనుగడకు ముప్పువాటిళ్ళుతోంది
మానవాళి మనుగడ ప్రశ్నార్థక మౌతుంది
నీ శరీరానికి తగిలిన గాయాలు మానాలంటే
మాలో మార్పు ఒక్కటే మార్గం
లేదంటే... నీలో కలిసిపోవడం ఖాయం

మీ **గుముడాల చక్రవర్తి గౌడు, MBNR**



# కథ చెప్పుతా..ఊ కొడతావా.....



మిత్రులారా! ఈ రోజుల్లో కథలు చెప్పేవారూ, వినేవారూ చాలా చాలా తక్కువైనారు. ముఖ్యంగా పిల్లలలో పఠనాశక్తి పెంచేందుకు కథలు ఎంతగానో ఉపయోగపడతాయని మా అభిప్రాయం. అందుకే ఈ శీర్షికలో పిల్లలు సొంతంగా రాసిన కథలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. తర్వాత సేకరించిన వాటికి ప్రాధాన్యం. ఐతే అవి సందేశాత్మకంగా గానీ, నీతి ప్రాధాన్యం కలవి గానీ అయి ఉండాలి.

**ఈ నెల కథ ......**



## ఏనుగు-స్నేహితులు

ఒక ఏనుగు ఎవరైనా స్నేహితులు దొరుకుతారేమో అని ఒంటరిగా ఆశగా తిరుగుతూ, కోతుల గుంపుని చూసి, "మీరు నాతో స్నేహం చేస్తారా?" అని అడిగింది.


కోతులు, "అబ్బో! నువ్వెంత పెద్దగా ఉన్నావో? మా లాగా కొమ్మలు పట్టుకుని ఉయ్యాలా జంపాల ఊగగలవా? అందుకే మనకి స్నేహం కుదరదు," అన్నాయి. ఆ ఏనుగుకి కుందేలు కనిపించింది. "హాయ్ కుందేలు, నాతో స్నేహం చేస్తావా?" అని ఆశగా అడిగింది. "నువ్వు ఇంత పెద్దగా ఉన్నావ్, నాలాగా చిన్న బొరియలలో, కన్నాలలో దూరగలవా? మనకి స్నేహం ఎలా కుదురుతుంది?" అంది.
ఆ తరువాత ఏనుగు ఒక కప్పని కలిసింది. దాన్నికూడా స్నేహం కోసం అడిగింది. "నువ్వు ఇంత పెద్దగా ఉన్నావు, నాలాగా గెంతలేవు. నీతో స్నేహం కుదరదు,"అని చెప్పింది.

దారిలో నక్క కనిపిస్తే, దానిని కూడా అడిగి, కాదనిపించుకుంది. ఈలోగా, అడవిలోని జంతువులన్నీ చెల్లా చెదురుగా పరిగెడుతున్నాయి. "ఏమైంది? అంత భయంగా పారిపోతున్నారు?" అని ఒక ఎలుగుబంటి ని అడిగింది. "అయ్యో పులి జంతువుల్ని వేటాడుతోంది." అని చెప్పి పారిపోయాయి. ఏనుగు ధైర్యంగా తన స్నేహితులనందర్నీ కాపాడాలని అనుకుంది. పులి కెదురుగా నిలబడి, "దయచేసి నా స్నేహితులని చంపద్దు," అంది.
"నీ పని నువ్వు చూసుకో ...నీ కెందుకు వాళ్ళ గోల?" అంది పులి. తన మాట వినేట్టు లేదని, ఏనుగు పులి ని గట్టిగా కొట్టి బెదరకొట్టింది. పులి నెమ్మదిగా అక్కడినించి జారుకుంది. ఈ విషయం తెలుసుకున్న జంతువులన్నీ చాలా సంతోషించాయి. "నీ ఆకారం సరైనదే. ఇప్పట్నించీ నువ్వు మా అందరి స్నేహితుడివని " ఎంతో మెచ్చుకున్నాయి.

**నీతి : స్నేహానికి నియమాలు లేవు. స్నేహానికి రూపం,ఆకారం తో పనిలేదు.**

**సేకరణ: శిరీష, 10వ తరగతి.**

courtesy by https://www.momjunction.com




## మెదడుకు మేత

ఇక్కడ ఇచ్చే వాటికి సమాధానాలను పిల్లలే రాసే విధంగా అందరు టీచర్లు ప్రోత్సహించాలని కోరుకుంటున్నాం.

జవాబులను 27వ తేదీలోగా పంపగలరు.



# స్టూడెంట్ కార్నర్



హలో ఫ్రెండ్స్,

పిల్లలు తమ అభిప్రాయాలను నేరుగా చెప్పలేకపోవచ్చు. అలాగే కొందరు వారి అభిప్రాయాలకు ఇతరుల స్పందన ఎలా ఉంటుందో అని ఆలోచించే వారు ఉంటారు. ఈ శీర్షిక ద్వారా పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలుపగలరని మా నమ్మకం. అంతేకాక వారిలో తప్పులులేకుండా రాయాలనే జ్ఞానం పెరుగుతుంది. ఇంకా చాలా మంది రాయడానికి ముందుకు రావడం లేదు. ఆ బిడియం పోవాలని ఆశిస్తూ.........



హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు శశివర్ధన్ నేను ఎనిమిదవ తరగతి చదువుతున్నాను. మాబడి పత్రిక చాలా బావుంది. నాకు తెలియని విషయాలు ఎన్నో ఇందులో వస్తున్నాయి. మీరు కూడా ఈ పత్రికను చదవాలని కోరుకుంటున్నాను. అలాగే ఈ పత్రికలో నేను కథ రాయడానికి ప్రయత్నిస్తాను.

- శశివర్ధన్, 8వ తరగతి.



స్నేహితులందరికీ నమస్కారం,

నవంబర్ 'మాబడి' పుస్తకం నాకు బాగా నచ్చింది. అందులో అందరూ అభిప్రాయలు రాయమనడం బావుంది. అందరం మాటలు చెపుతాం కానీ రాయడమంటే కొంత ఇబ్బందిగా ఫీలవుతారు. వచ్చే నెల పత్రిక నెల పత్రికలో నేనూ ఏదో ఒకటి రాయడానికి ప్రయత్నిస్తాను. ప్రతి నెలా పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తూ వుంటాను....... - G.అంజలి, 8వ తరగతి.



హాయ్ ఫ్రెండ్స్,

నాకు "మాబడి" పత్రిక బాగా నచ్చింది. అందులో అందరూ వారి వారి అభిప్రాయాలు చెప్పడం బాగా నచ్చింది. నేను పజిల్ చేయలేక పోయాను. పజిల్ లో అన్ని సబ్జెక్టుల విషయాలు ఉన్నాయి. దీనిని చదివిన దగ్గరనుండి ఇంకా చదవాలని అనిపిస్తుంది. మీరూ తప్పక చదువుతారని ఆశిస్తున్నాను.....

- రాంబాబు, 10వ తరగతి.



**ఇతర జిల్లాల వారి స్పందన**

హలో ఫ్రెండ్స్,

"మాబడి" పత్రిక గురించి మాసారు చెపితే ఏమోలే అనుకున్నాను. కానీ చదివాక ప్రతి నెలా చదవాలి అనిపించింది. చాలా బావుంది. ఈ నెలలో ఎలాగైనా పజిల్ పూర్తి చేయాలని పట్టుదలతో చేసి పంపాను. నావి అన్నీ కరెక్ట్ అవుతాయని నా నమ్మకం. నేనూ ఈ పత్రికకోసం ఏదైనా పంపాలి అనుకుంటున్నాను. వచ్చే నెల నేను తప్పక ఏదో ఒకటి పంపుతాను. అవకాశం ఇవ్వగలరు.

- P.మనీషా,10వ తరగతి, ZPHS Pachunur, కరీంనగర్ జిల్లా



హలో ఫ్రెండ్స్,

నాకు "మాబడి" మాస పత్రికలోని చాలా బాగా నచ్చినవి కానీ కొన్ని రాకపోవడం వలన సమయానికి ఇవ్వలేక పోయాను. ఈసారి నేను తప్పక దాన్ని పూర్తి చేస్తా. మా ఫ్రెండ్స్ కూడా పత్రిక కోసం ఎదురుచూస్తుంటారు. చాలా చాలా బావుంది.

- యమున, 8వ తరగతి.



హలో ఫ్రెండ్స్,

'మాబడి' పుస్తకం నేను చదువుదామంటే నాకు పత్రిక ఇవ్వడం లేదు. పెద్దవాళ్ళే తీసుకుంటున్నారు. ఈసారి ఎలాగోలా తీసుకొని చదివాను. చాలా బావుంది. అందరూ చదవాలి. ఇందులో బొమ్మలన్నీ నచ్చాయి. మీరూ చదవండి.

- మీ ఫ్రెండ్ ౬వ తరగతి.

ఈ నెలలో ఈ పుస్తకం పై అభిప్రాయాలు చెప్పారు. ఇపుడిపుడే వారు వారి అభిప్రాయాలు చెప్పడానికి అలవాటు పడుతున్నారు. దయచేసి అందరూ సహృదయంతో గమనించగలరు.

**శుభవార్త:** ఈ నెల నుండే 'గెస్ట్ కాలం' పేరుతో శీర్షిక ప్రారంభం. మీరూ రచనలు పంపవచ్చు. త్వరపడండి. టీచర్లు, విద్యార్థులూ రచనలు పంపవచ్చు. జనవరి నెల నుండి ప్రతి నెలా ఒక జిల్లాకి అవకాశం ఇవ్వడం జరుగుతుంది.ఒకటి టీచర్ ది, మరొకటి విద్యార్థిది తప్పక వుంటుంది.